513) బౌళి

ప॥ పరమపురుష డీబాలుడట । హరవిరుంచులు మొక్కే రదివో వాకిటను ॥

చ॥ దేవు డితడు సర్వదేవతల కొడయడు । వేవేలువేదములచే వేద్యు డీతడు ।
దేవకీదేవికి వసుదేవునికి గొడుకాయ । యీావిధము నోచిరి వీ రెంతభాగ్యవంతులో ॥

చ॥ అంతటా దా నున్నవాడు అరయ స్వతంత్రుడు । అంతము నాదియులేని ఆదిమూరితి ।
వంతుకు యశోదకు నవ్వల నందగోపునికి । దొంతరకొడుకైనాడు తొల్లి వీ రేపుణ్యులో ॥

చ॥ ఇందిరావల్లభుడు ఇహపరనాయకుడు । కందువ శ్రీవేంకటాద్రి గాపున్నవాడు ।
మందగొల్లెతలకెల్ల మరది దా నైనాడు । ఇందరు నిందరే వీరి కెన్నటి సంబంధమో ॥